# కాంగ్రెస్ మాయలో ఆగం కావొద్దు



కడ్తాల్ : కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్



వెల్దండ: పెద్దాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు

**• జడ్పీటీసీ దశరథ్‌నాయక్**

కడ్తాల్, నవంబర్ 16 : కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలకు ప్రజలు ఆగం కావొద్దని, ఆ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్రిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, అనంతరెడ్డి, ముద్విన్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు ఈర్లపల్లి సాయిలు, ఈర్లపల్లి ఈశ్వరయ్య, మల్లయ్య, శివరాజ్, మహేశ్‌తో పాటు మరో 20మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి నాయకులు గులాబీ కండువాలు కప్పారు. అనంతరం చరికొండలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్, సాగునీరు, తాగునీటీ కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని గుర్తు చేశారు. కరెంట్ కోసం రైతన్నలు పడ్డ కష్టాలు వర్ణనాతీతమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు ఆనందంగా ఉన్నాయన్నారు. కరెంట్, తాగు, సాగునీటి కష్టాలు దూరమయ్యాని వివరించారు. రాష్ట్రాన్ని 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకలు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడగటం విడ్డూరంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్‌కి ఓటేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు భాగ్యమ్మ, భారతమ్మ, యాదయ్య, ఉప సర్పంచ్ నరేశ్, వినోద్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు రాజు, కృష్ణారెడ్డి, జంగయ్యగౌడ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, నర్సింహగౌడ్, జంగయ్యగౌడ్, హర్యానాయక్, సాబేర్, శ్రీను, పర్వతాలు, పెద్దయ్య, గోపాల్, దర్గయ్య, అంజి, యాదయ్య, సాలయ్య, భూపాల్ పాల్గొన్నారు.

**వెల్దండ మండలంలో...**

వెల్దండ, నవంబర్ 16: బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దాపూర్, తిమ్మినోనిపల్లి, అజిలాపూర్, కొట్ర, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా గురువారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని, జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, శేఖర్, వీరారెడ్డి, అజిలపూర్ ఉప సర్పంచ్ కర్ణాకర్‌రెడ్డి, చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, యాదగిరి, ఆనంద్, శంకర్, ప్రబాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాల్‌రాజ్, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్ గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, మట్టపర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



దేవునిపడకల్‌లో ప్రచారంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్

తలకొండపల్లి, నవంబర్16: సంక్షేమ పాలన అందాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరిశంకర్ అన్నారు. గురువారం తలకొండపల్లిలోని దేవునిపడకల్‌లో ప్రచారం చేశారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు స్వామిగౌడ్, సత్యంముదిరాజ్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి



ఊర్కొండ పేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఊర్కొండ, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మండలంలోని ఊర్కొండ పేట, గుడిగానిపల్లిలో ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వరమ్మ ముత్యాలు, మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, కొండగిరి, రాజేశ్, ఎండీ అగ్బర్, చంద్రకాంత్, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే తీర్పునివ్వాలి



ఎల్లికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్

కల్వకుర్తి రూరల్, నవంబర్ 16 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి పక్షాలకు దిమ్మతిరిగేలా తీర్పునివ్వాలని ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్ కోరారు. గురువారం కల్వకుర్తి మండలం ఎల్లికల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములవుదాం

**• మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్**

కల్వకుర్తి, నవంబర్ 16 : కారుగుర్తుకు ఓటు వేసి రాష్ట్రాభివృద్ధిలో మమేకం అవుదామని బీఆర్‌ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో 17, 18, 19 వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం పంజుగులలో భారత జాగృతి గణేశ్ ఆధ్వర్యంలో ,మార్చాల గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ గెలిస్తే ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు వస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కల్వకుర్తి మున్సిపాలిటీ 17వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్



పంజుగులలో ప్రచారం నిర్వహిస్తున్న భారత జాగృతి గణేశ్



మార్చాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## చల్లంపల్లిలో సదర్ ఉత్సవాలు



ఉత్సవంలో పాల్గొన్న యాదవులు

కడ్తాల్, నవంబర్ 16 : మండలంలోని చల్లంపల్లిలో బుధవారం రాత్రి సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు గుర్క శివయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలకరించిన దున్నపోతులతో యాదవ సోదరులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అర్ధరాత్రి వరకు నిర్వహించిన కార్యక్రమంలో యువత నృత్యాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్యయాదవ్, నాయకులు పరమేశ్‌యాదవ్, రామకృష్ణయాదవ్, రాములు యాదవ్, వెంకటేశ్‌యాదవ్, సాయిలుయాదవ్, శ్రీశైలంయాదవ్, రాజేందర్‌యాదవ్, కొండల్ యాదవ్, నవీన్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, యాదయ్యయాదవ్, భాస్కర్‌యాదవ్, ప్రవీణ్ గౌడ్, రెవెల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి పెండ్లికి ఆర్థిక సాయం

కడ్తాల్, నవంబర్ 16 : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని మర్రిపల్లికి చెందిన బొడ్డుపల్లి అనూషా చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది. నాయనమ్మ అంజమ్మ వద్దే అనూషా పెరిగింది. అనూషా వివాహం ఈనెల 19న జరగనుంది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ గురువారం ఉదయం స్థానిక సర్పంచ్ భాగ్యమ్మజంగయ్యగౌడ్‌తో కలిసి అనూషాని కలిసి పెండ్లికి, రాధాకృష్ణ ట్రస్టు తరపున రూ.10,116 అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ భాగ్యమ్మ, ఉప సర్పంచ్ నర్సింహ, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, నాయకులు హర్యానాయక్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

## హెచ్‌ఎంకు ఘన సన్మానం

కల్వకుర్తి రూరల్, నవంబర్ 16 : కల్వకుర్తి మండలం తాండ్ర జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జహంగీర్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం కస్నానాయక్‌ను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం కస్నానాయక్ పాఠశాలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అంకితభావంతో పని చేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి

**• వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి**

ఆమనగల్లు, నవంబర్ 16 : బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మండల పరిధిలోని మంగళపల్లిలో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఉప సర్పంచ్ కొప్పు సాయి, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్, మురళి, వెంకట్, జంగయ్య, తానయ్య, ముత్యాలు ఉన్నారు.

## జైపాల్ యాదవ్ గెలుపు ఖాయం

**• ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్**

ఆమనగల్లు, నవంబర్ 16 : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు ఖాయమని ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ అన్నారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ 9వ వార్డులో కౌన్సిలర్ సోన, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో కౌన్సిలర్ కమఠం రాధమ్మ, ఏఎంసీ డైరెక్టర్ రమేశ్ నాయక్, సీనియర్ నాయకులు కమఠం వెంకటయ్య, జయరాం, తదితరులు పాల్గొన్నారు.